TGTEL/26/A7716

# ఉద్యమ పోరు

UDYAMA PORU

ప్రతి పదం.. పోరాట కదం..

వరంగల్ | సంపుటి : 1 | సంచిక : 32 | మంగళవారం | 20.10.2026 | పేజీలు : 8 | వెల : 3 /- | ఎడిటర్ - బండారి సుమంత్




## హైదరాబాద్‌లో హనీట్రాప్ కలకలం

: యువతిలా నటిస్తూ పోలీసుకే వల వేసిన కేటుగాడు

- యువతిలా నటిస్తూ పోలీసు అధికారిని బ్లాక్‌మెయిల్ చేసిన పవన్ అరెస్ట్
- వాట్సాప్‌లో పరిచయం పెంచుకుని డబ్బు డిమాండ్ చేసిన నిందితుడు
- వందల మంది బాధితులు ఉన్నట్టు పోలీసుల దర్యాప్తులో వెల్లడి
- ఇతర రాష్ట్రాలు, దుబాయ్‌లోనూ బాధితులు ఉన్నట్టు గుర్తింపు

2

## హైదరాబాద్‌లో ఫేక్ నంబర్ ప్లేట్లపై ఉక్కుపాదం.. 100 వాహనాలు సీజ్

- హైదరాబాద్‌లో నకిలీ నంబర్ ప్లేట్లపై పోలీసుల స్పెషల్ డ్రైవ్
- గత 8 నెలల్లో 100 వాహనాలు స్వాధీనం, క్రిమినల్ కేసులు నమోదు
- పట్టుబడిన వాటిలో 88 ద్విచక్ర వాహనాలు, 12 కార్లు
- నకిలీ ప్లేట్లు తీవ్రమైన నేరమన్న జాయింట్ సీపీ జోయల్ డేవిస్

2

# ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్..

## - రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చే సదస్సు : సీఎం రేవంత్ రెడ్డి

- భారత్ ఫ్యూచర్ సిటీని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2.0 ఏర్పాట్లపై సమీక్ష
- నవంబర్ 15 నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

**ఉద్యమపోరు, హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో పర్యటించి, పలు అభివృద్ధి పనులపై కీలక ఆదేశాలు జారీ చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అవసరమైతే కార్మికుల సంఖ్యను పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు 'భారత్ ఫ్యూచర్ సిటీ' వేదికగా జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. 'మీ పెట్టుబడులు మాతో సురక్షితం' అనే భరోసాతో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌ను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలోనే నిర్వహించనున్నందున, యూనివర్సిటీ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి, సదస్సు ఏర్పాట్లపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు.. కాంగ్రెస్ నేతలకు లీగల్ నోటీసులు

- మహేశ్ గౌడ్, పొంగులేటి, వంశీకృష్ణకు బీఆర్ఎస్ నోటీసులు
- నోటీసులు జారీ చేసిన సోమ భరత్ కుమార్
- సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్
- తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన

**ఉద్యమపోరు, హైదరాబాద్ :** కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీ కృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. ఈ అంశంపై ఇప్పటికే 'వెలుగు' దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు పంపించినట్లు తెలిపింది.....

2

## ఆసియా పారా గేమ్స్.. రికార్డు టైమింగ్‌తో స్వర్ణం గెలిచిన తెలుగు అథ్లెట్ దీప్తి జీవన్‌జీ

- ఆసియా పారా గేమ్స్‌లో సత్తా చాటిన దీప్తి జీవన్‌జీ
- మహిళల 400 మీటర్ల టీ20 విభాగంలో స్వర్ణం, కొత్త గేమ్స్ రికార్డ్
- టేబుల్ టెన్నిస్‌లో భవీనా పటేల్‌కు కాంస్య పతకం
- తొలిరోజు 11 పతకాలతో నాలుగో స్థానంలో నిలిచిన భారత్
- మరిన్ని పతకాలపై ఆశలతో బరిలో భారత అథ్లెట్లు

2

TGTEL/26/A7716
ఉద్యమ పోరు
ప్రతి పదం పోరాట కదం
మంగళవారం 20.10.2026

# 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చే సదస్సు

## : సీఎం రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..** ఈ సదస్సును అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలని, దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలను ఆకర్షించేలా ఏర్పాట్లు ఉండాలని సీఎం సూచించారు. నవంబర్ 15 నాటికి ఓపెన్ ప్రమిసెస్ పనులు, నవంబర్ చివరి నాటికి సమ్మిట్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని గడువు విధించారు. ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' కేవలం ఒక వ్యాపార సదస్సు మాత్రమే కాదని, ఇది తెలంగాణ రాజకీయ, ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే ఒక చరిత్రాత్మక వేదిక అని ఉద్ఘాటించారు. సదస్సు విజయవంతం కోసం ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి ఇబ్రహీంపట్నంలో నూతనంగా నిర్మించిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ప్రారంభించారు. అనంతరం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ ప్రాంగణంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (నిమ్) క్యాంపస్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, కాలె యాదయ్య, డీజీపీ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు.. కాంగ్రెస్ నేతలకు లీగల్ నోటీసులు

**మొదటిపేజీ తరువాయి..** తెలిపింది. అదే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణతో తాజాగా ముగ్గురు కాంగ్రెస్ నేతలకు కూడా నోటీసులు జారీ చేసింది. తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఈ అంశానికి సంబంధించి చేసిన పోస్టులను వెంటనే బేషరతుగా తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేసింది. నోటీసులకు స్పందించకపోతే పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ లీగల్ సెల్ హెచ్చరించింది.

# 'మున్సిపల్' జీతాలు పెంచేదెప్పుడు..

## మూడేండ్లుగా నయాపైసా పెంచని కాంగ్రెస్ ప్రభుత్వం

**ఉద్యమపోరు, సిద్దిపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లయినా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు జీతాలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నా వారి

జీతాలు మాత్రం పెరుగక ఇంటి అద్దె లు, విద్యుత్ బిల్లులు, రవాణా ఖర్చులతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే కార్మికుల జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ....... ఇతర మున్సిపల్ విభాగాల కార్మికులకూ గ్రూపు విధానాన్ని వర్తింపజేయాలని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తానని స్పష్టంచేశారు. దసరా పండుగను పురసరించుకొని సోమవారం సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో హరీశ్‌రావు ఆత్మీయంగా ముచ్చటించారు. వారితో కలిసి టిఫిన్ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన సొంత ఖర్చులతో మహిళా కార్మికులకు చీరలు, పురుషులకు ప్యాంట్లు, షర్టులు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు చేస్తున్న సేవకు తన వంతుగా గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్ట వివరించారు. పట్టణం పరిశుభ్రంగా కనిపించడం వెనుక వారి కష్టం, త్యాగం, నిరంతర శ్రమ దాగి ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కార్మికులకు ఎప్పుడూ కష్టాలేనని హరీశ్‌రావు విమర్శించారు. నాటి రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో పారిశుద్ధ్య కార్మికులకు మూడు, ఐదు, ఆరు నెలలపాటు జీతాలు అందని పరిస్థితులు ఉండేవని దుయ్యబట్టారు. వేతనాల కోసం కార్మికులు ఎర్రజెండాలు పట్టుకొని ఆర్డీవో కార్యాలయాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేయాల్సి వచ్చేదని ఆయన గుర్తుచేశారు. అప్పట్లో ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనం రూ.8,300 మాత్రమే ఉండేదని, కాంట్రాక్టర్ల ప్రమేయంతో జీతాలు సకాలంలో అందడంలోనూ ఇబ్బందులు ఎదురయ్యేవని పేరొన్నారు.పారిశుద్ధ్య కార్మికుల వేతనాల పెంపు, ఇతర మున్సిపల్ విభాగాలకు గ్రూపు విధానం విస్తరణ, ఉద్యోగుల కుటుంబాలకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిషారం వంటి అంశాలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా నెరవేర్చాలని హితవు పలికారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచే కార్మికుల జీవితాల్లోనూ వెలుగులు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, వారి శ్రమకు తగిన ప్రతిఫలం అందే వరకు బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టంచేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల వేతనాలను దశలవారీగా పెంచిందని హరీశ్‌రావు తెలిపారు.రూ.8,300 నుంచి రూ.16,600 వరకు పెంచడమే గాక కాంట్రాక్టర్లు, మధ్యవర్తుల ప్రమేయాన్ని తొలగించి ఏడుగురు కార్మికులతో ఒక గ్రూప్ ఏర్పాటుచేసి, ప్రభుత్వమే నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జీతాలు జమచేసే విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఫలితంగా వేతనాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగాల్సిన పరిస్థితి తగ్గిందని పేరొన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల వేతనాలను పెంచలేదని ఆరోపించారు. పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు పెంచాలని కోరడంలో తప్పేమీ లేదని, వారి డిమాండ్ న్యాయమై నదని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు ఇండ్లకే పరిమితమైనప్పటికీ వారు మాత్రం ప్రాణాలు పణంగా పెట్టి వీధులను శుభ్రం చేశారని హరీశ్‌రావు కొనియాడారు. ఆ సమయంలో తాను మంత్రిగా ఉండి కార్మికుల వెంట తిరిగి భరోసా కల్పించానని, అవసరమైన కిట్లు ఇచ్చినట్టు వివరించారు. సంక్షోభ సమయాల్లో ముందుండి సేవలందించే కార్మికులకు తగిన వేతనం, గౌరవం, ఉద్యోగ భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించే విధానాన్ని ఇతర విభాగాలకూ విస్తరించాలని కోరారు.

# రేవంత్ సర్కార్‌పై రూ.50 వేల కోట్ల స్కాం ఆరోపణలు..

## - సీబీఐ విచారణకు క్రిశాంక్ డిమాండ్

**ఉద్యమపోరు, హైదరాబాద్ :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ అండతో రూ.50,000 కోట్ల విలువైన కుంభకోణాలు జరిగాయని, ముఖ్యంగా సెక్షన్ 22ఏ కింద ఉన్న నిషేధిత భూముల వ్యవహారంలో భారీగా అవినీతి చోటుచేసుకుందని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎలాంటి పాత్ర లేకపోతే, వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్ లో మీడియాతో క్రిశాంక్ మాట్లాడుతూ... ఈ భూ సెటిల్‌మెంట్ల వెనుక సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలను బెదిరించడమే కాకుండా, భూదందాల్లో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని వ్యాఖ్యానించారు. చేవెళ్ల పరిధిలోని చందన్‌వల్లి గ్రామంలో సర్వే నంబర్ 363లోని అసైన్డ్ భూమిని వ్యవసాయ భూమిగా మార్చి, ఆర్9 కన్‌స్ట్రక్షన్స్ పేరుపై రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. ఈ కంపెనీలో కృష్ణారెడ్డి భాగస్వామిగా ఉన్నారని ఆరోపించారు. ఇలాంటి భూ కబ్జాల కోసమే సెక్షన్ 22ఏను వాడుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గానికి నిధులు కావాలంటే కాంగ్రెస్ కండువా కప్పుకోవాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా క్రిశాంక్ గుర్తుచేశారు. ఇదే సమయంలో ఒక ఆసుపత్రి అమ్మకం, మ్యాక్స్‌బిన్ ఫార్మా, మైండ్‌వాల్ట్ కార్పొరేట్ స్కూళ్లతో సీఎం కుటుంబ సభ్యులకు ఉన్న సంబంధాలపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఈ ఆరోపణలపై బీజేపీ మౌనంగా ఉండటాన్ని కూడా ప్రశ్నించారు. ఈ కుంభకోణాలపై తమ వద్ద ఉన్న అన్ని పత్రాలు, డైరెక్టర్ల వివరాలు, వాటాల సమాచారాన్ని సీబీఐకి సమర్పించడానికి బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని, దమ్ముంటే విచారణకు ఆదేశించాలని ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు.

# 50 డిగ్రీలకు చేరనున్న ఎండలు?

## గోదావరి నీటి నిల్వపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

**ఉద్యమపోరు, హైదరాబాద్ :** తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమ్మగారిపల్లి వద్ద గోదావరి ఆనకట్టను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని చెప్పారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు. వర్షాలు తగ్గి భూగర్భజలాలు పడిపోయే పరిస్థితి ఏర్పడితే వ్యవసాయంతో పాటు తాగునీటి సరఫరాపైనా ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. నీటి లభ్యత తగ్గితే విద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని తుమ్మల సూచించారు. నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి కష్టాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. గోదావరి నీటిని నిల్వ చేసే ప్రయత్నాల్లో భాగంగా దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేసే పనులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# ఆసియా పారా గేమ్స్.. రికార్డు టైమింగ్‌తో స్వర్ణం గెలిచిన తెలుగు అథ్లెట్ దీప్తి జీవన్‌జీ

**మొదటిపేజీ తరువాయి..** ఐచి-నగోయాలో జరుగుతున్న ఆసియా పారా గేమ్స్‌లో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నారు. పోటీల రెండో రోజు, తెలుగు అథ్లెట్ దీప్తి జీవన్‌జీ మహిళల 400 మీటర్ల టీ20 విభాగంలో స్వర్ణ పతకం సాధించి సంచలనం సృష్టించింది. కేవలం 56.36 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరుకుని కొత్త గేమ్స్ రికార్డును నెలకొల్పింది. పారిస్ 2024 పారాలింపిక్ పతక విజేత అయిన దీప్తి, తన సమీప ప్రత్యర్థి అయిన జపాన్ అథ్లెట్ (58.92 సెకన్లు) కంటే రెండు సెకన్లకు పైగా ఆధిక్యంతో రేసును పూర్తి చేయడం విశేషం. మరోవైపు టోక్యో 2020 పతక విజేత భవీనా పటేల్ కూడా భారత్‌కు మరో పతకాన్ని అందించింది. మహిళల సింగిల్స్ క్లాస్ 4-5 టేబుల్ టెన్నిస్ విభాగంలో ఆమె కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయాలతో భారత్ పతకాల సంఖ్య మరింత పెరిగింది. తొలిరోజే భారత్ 4 స్వర్ణాలు, 5 రజతాలు, 2 కాంస్యాలతో కలిపి మొత్తం 11 పతకాలు సాధించి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. రెండో రోజు పోటీలు ఇంకా కొనసాగుతున్నాయి. పారా ఆర్చర్ శీతల్ దేవి, అథ్లెట్ రవాన్నీ వలసనైని, షూటింగ్ త్రయం మనీశ్ నర్వాల్, నిహాల్ సింగ్, రుద్రాన్ష్ ఖండేల్వాల్ వంటి క్రీడాకారులు తమ ఈవెంట్లలో పతకాల కోసం పోటీ పడనున్నారు.

# హైదరాబాద్‌లో హనీట్రాప్ కలకలం

## : యువతిలా నటిస్తూ పోలీసుకే వల వేసిన కేటుగాడు

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్ నగరంలో సంచలనం సృష్టించిన హనీట్రాప్ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. యువతిగా నటిస్తూ వాట్సాప్‌లో పరిచయం పెంచుకుని, ఏకంగా ఒక పోలీసు అధికారిని బ్లాక్‌మెయిల్ చేసిన పవన్ అనే నిందితుడిని సైదాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడి వలలో వందలాది మంది బాధితులు చిక్కుకున్నట్లు పోలీసులు గుర్తించారు. పవన్ అనే యువకుడు వాట్సాప్‌లో యువతి పేరుతో నకిలీ ప్రొఫైల్ సృష్టించి, ఒక పోలీసు అధికారితో స్నేహం చేశాడు. చాటింగ్ ద్వారా కొంతకాలం నమ్మకాన్ని కలిగించిన అనంతరం, సదరు అధికారిని బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బు డిమాండ్ చేయడం ప్రారంభించాడు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రంగంలోకి దిగిన సైదాబాద్ పోలీసులు సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను చార్మినార్ డీసీపీ కిరణ్ ఖరే సోమవారం మీడియాకు వెల్లడించారు. నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టి, అతని నేర చరిత్రను వివరించారు. నిందితుడి మొబైల్ ఫోన్‌ను విశ్లేషించగా వేల సంఖ్యలో వాట్సాప్ చాటింగ్‌లు లభ్యమయ్యాయి. అతని బాధితుల జాబితాలో వందలాది మంది ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. నిందితుడి మోసాల పరిధి కేవలం తెలంగాణకే పరిమితం కాలేదని, ఇతర రాష్ట్రాలతో పాటు దుబాయ్ వంటి విదేశాల్లో ఉన్న వారిని కూడా లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం నిందితుడిని కస్టడీలోకి తీసుకున్నపోలీసులు, ఈ వ్యవహారం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో ఫేక్ నంబర్ ప్లేట్లపై ఉక్కుపాదం.. 100 వాహనాలు సీజ్

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్ నగరంలో నకిలీ, ట్యాంపర్ చేసిన నంబర్ ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. వాహనాల గుర్తింపును దాచిపెట్టడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారిని కట్టడి చేసేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 8 నెలల్లో 100 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు 100 క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. నకిలీ నంబర్ ప్లేట్ల వినియోగంపై ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ స్పెషల్ డ్రైవ్‌ను ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో 88 ద్విచక్ర వాహనాలు, 12 నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విషయంపై ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, డి. జోయల్ డేవిస్ మాట్లాడుతూ.. నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లను ఉపయోగించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. "ఇది ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నివారణ, ప్రజా భద్రతకు పెను సవాలుగా మారుతోంది. ఇటువంటి చర్యల వల్ల వాహనాల అసలు గుర్తింపును దాచిపెట్టడం, నేరాల దర్యాప్తుకు ఆటంకం కలిగించడం, చట్టపరమైన జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడం వంటివి సులభమవుతాయి" అని ఆయన వివరించారు. మోటారు వాహనాల చట్టం-1988, కేంద్ర మోటారు వాహన నిబంధనలు-1989 ప్రకారం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగానే వాహనదారులు నంబర్ ప్లేట్లను అమర్చుకోవాలని ఆయన తేల్చిచెప్పారు. హై-సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ (HSRP) నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అసలు రిజిస్ట్రేషన్ నంబర్‌ను దాచిపెట్టేలా నకిలీ నంబర్లు, అంకెలను మార్చడం, అనుమతి లేని ఫాంట్లు, రకరకాల స్టిక్కర్లు వాడటం వంటివి చట్టవిరుద్ధమని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి స్పెషల్ డ్రైవ్‌లను కొనసాగిస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. వాహనదారులు చట్టప్రకారం నంబర్ ప్లేట్లను ఉపయోగించాలని, ఎవరైనా అనుమానాస్పద నంబర్ ప్లేట్లతో కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## హిందూ ఐక్య వేదిక, శివాజీ రోడ్ నర్సంపేట వారి ఆధ్వర్యంలో..

# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు నిత్య అన్నప్రసాద కార్యక్రమం**

**ఉద్యమ పోరు, ప్రత్యేక కథనం :** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అమ్మవారి ఆశీస్సులతో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, ఆధ్యాత్మిక భావనతో పాటు సేవాభావాన్ని చాటిచెప్పే విధంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా అన్నదానం యొక్క గొప్పతనాన్ని చాటిచెబుతున్నారు.అన్నదానం మహాదానం అనే నినాదంతో, ఆకలితో ఉన్నవారికి అన్నం అందించడం దైవసేవతో సమానమనే భావనతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, మానవత్వం, పరస్పర సహకార భావాలను పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరిస్తున్న దాతలకు, భక్తులకు, సేవకులకు హిందూ ఐక్యవేదిక తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా కాశి పండితులచే మహా హారతి కార్యక్రమం**

**కాశీలో మహా గంగా ఆరతి:**

1. శంఖం ఊదడం (శంఖ నాద్)
2. అగరుబత్తి (అగర్బత్తి) హారతి
3. ధూపం (ధూప్) హారతి
4. 51 వత్తుల దీపంతో ఆర్తి (ఝుల్ హారతి)
5. 'నాగ్' (సర్ప-రూపం) మహా హారతి
6. పుష్ప (పుష్ప) హారతి
7. నెమలి ఈక (మోర్ పంఖ్) హారతి
8. 'చావర్' (ఉత్సవాల కొరడా) హారతి
9. మంత్రాలు పఠించడం

గంగా హారతిలో ఉపయోగించే ప్రతి వస్తువు వెనుక ఉన్న ప్రాముఖ్యత మరియు కారణం గంగా హారతి సమయంలో ఉపయోగించే ప్రతి వస్తువుకు దానిదైన మతపరమైన మరియు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉంటుంది. వాటిలో ప్రతి దాని వెనుక ఉన్న కారణాన్ని ఇప్పుడు తెలుసుకుందాం

**శంఖాన్ని ఎందుకు పూరిస్తారు?**

శంఖాన్ని పూరించడం అనేది శుభప్రదానికి, పవిత్రతకు మరియు సానుకూలతకు చిహ్నంగా పరిగణించబడుతుంది. మతపరమైన నమ్మకాల ప్రకారం, ఇది భక్తిభరితమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది మరియు 'ఆరతి' (పూజా కార్యక్రమం) ప్రారంభానికి సంకేతంగా నిలుస్తుంది.

**అగర్భతి ఎందుకు ఉపయోగిస్తారు?**

ధూపం యొక్క సువాసన పరిసరాలను సుగంధభరితం చేస్తుంది మరియు భక్తులు తమ మనస్సును ఆరాధనపై కేంద్రీకరించేలా సహాయపడుతుంది.

**ధూపం ఎందుకు సమర్పిస్తారు?**

ధూపం సమర్పించడం అనేది దేవతల పట్ల భక్తిశ్రద్ధలకు చిహ్నం. దాని సువాసన పూజా వాతావరణాన్ని పరిమళభరితంగా, భక్తితో నిండి ఉండేలా చేస్తుంది.

**ఐదు అంచెల దీపాన్ని (దీపమాల) ఎందుకు వెలిగిస్తారు?**

గంగా మాతకు ఐదు అంచెల దీపంతో ఘనమైన 'ఆరతి'ని సమర్పిస్తారు. ఈ ఐదు అంచెలను పంచభూతాలకు—పృథ్వి (భూమి), జలం (నీరు), అగ్ని, వాయువు

మరియు ఆకాశం—ప్రతీకగా భావించవచ్చు. ఇది ప్రకృతి పట్ల గౌరవానికి చిహ్నంగా నిలుస్తుంది.

**సర్పం (నాగుపాము) ఆకారంలో ఉన్న దీపంతో 'ఆరతి'ని ఎందుకు ఇస్తారు?**

సర్పం ఆకారంలో రూపొందించిన ఆరతి దీపం, పరమశివుని మరియు నాగదేవత యొక్క ప్రతీకాత్మక రూపాలతో ముడిపడి ఉండవచ్చు. గంగానది పరమశివుని జటాజూటం నుండే భూమికి దిగివచ్చిందని

నమ్ముతారు కాబట్టి, ఇటువంటి ఆరతి 'శివ తత్వాన్ని' (శివుని యొక్క సారాంశం లేదా తత్వాన్ని) గౌరవించే ఒక మాధ్యమంగా ఉపయోగపడుతుంది.

**నెమలి ఈకలను ఎందుకు ఉపయోగిస్తారు?**

నెమలి ఈకలు సౌందర్యానికి, శీతలత్వానికి మరియు పవిత్రతకు చిహ్నంగా పరిగణించబడతాయి. గంగామాత ముందు వీటిని ఊపడం అనేది భక్తిని, గౌరవాన్ని తెలియజేసే ఒక సాంప్రదాయ పద్ధతిగా ఉంటుంది.

**చన్వర్ (ఆచారబద్ధమైన విసనకర్ర)ను ఎందుకు ఉపయోగిస్తారు?**

చన్వర్ వినియోగం గౌరవానికి మరియు సేవకు చిహ్నం; ఇది ప్రాచీన రాజసంబంధిత మరియు మతపరమైన సంప్రదాయాల నుండి వచ్చింది. ఆరతి సమయంలో, గంగా మాతకు గౌరవపూర్వక సేవను సమర్పించే సంకేతంగా దీనిని ఉపయోగిస్తారు.

**చివరిగా మంత్రోచ్చారణ**

దేవి నవరాత్రుల సందర్భంగా, తెలంగాణలోని వరంగల్ జిల్లా నర్సంపేటలో అత్యంత వైభవంగా 'మహా గంగా హారతి' నిర్వహించబడింది.జగజ్జనని అమ్మవారి మహత్తర హారతిలో పాల్గొని భక్తులు జీవితాన్ని పుణ్యం చేసుకుంటున్నారు .

హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు. హిందూ సంప్రదాయంలో దేవి నవరాత్రులకు ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. ఆదిశక్తి స్వరూపిణి అయిన దుర్గాదేవి దుష్టశక్తులపై విజయం సాధించి, ధర్మాన్ని స్థాపించిన శక్తికి ప్రతీకగా పూజలందుకుంటుంది. అమ్మవారు శక్తి, ధైర్యం, జ్ఞానం, ఐశ్వర్యం, కరుణకు ప్రతిరూపంగా భక్తులచే ఆరాధించబడుతుంది. నవరాత్రులలో 9 రోజుల పాటు అమ్మవారిని 9 రూపాల్లో పూజించడం విశేషం.

వ్యాస రచయిత
బొల్లేపల్లి కమల్ కుమార్

# వికారాబాద్‌లో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు?

- **25వ వార్డు సుభాష్ నగర్‌లో మురుగునీటి నిల్వతో ప్రజలకు ఇబ్బందులు**
- **చేపల మార్కెట్, మాంసం దుకాణాల వ్యర్థాలతో తరచూ నిండుతున్న కాలువ**
- **సమస్య పరిష్కారానికి సమగ్ర పరిశీలన, శాశ్వత చర్యలు అవసరం**

**ఉద్యమపోరు, వికారాబాద్, అక్టోబర్ 19 :** వికారాబాద్ పట్టణంలోని 25వ వార్డు సుభాష్ నగర్‌లో మురుగునీరు నిల్వ ఉండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ సమస్య రెండు వార్డుల సరిహద్దు ప్రాంతంలో ఉందని, అక్కడి మురుగునీటి కాలువ దిగువకు ఉండటంతో పాటు చేపల మార్కెట్, మాంసం దుకాణాల నుంచి వ్యర్థాలు చేరడం వల్ల తరచూ కాలువ నిండిపోతోందని స్థానికంగా చర్చ జరుగుతోంది.మురుగునీరు నిల్వ ఉండటంతో దుర్వాసన, దోమలు, ఈగలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ముఖ్యంగా సమీపంలోనే కూరగాయల మార్కెట్, మాంసం దుకాణాలు ఉండటంతో పారిశుద్ధ్య సమస్య మరింత ఆందోళన కలిగిస్తోంది.ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు తెలుసుకున్నప్పటికీ జాప్యం జరుగుతుంది శాశ్వత పరిష్కారం మాత్రం తప్పనిసరిగా కావాలి. కాలువలో వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, మురుగునీరు సాఫీగా వెళ్లేలా కాలువ నిర్మాణ పరిస్థితిని పరిశీలించాలి. మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి సమస్యకు పరిష్కారం చూపాలి.ఈ ప్రాంతంలోని సమస్యను పూర్తిస్థాయి వివరాలు , వాస్తవ పరిస్థితులను పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. ఆరోపణలు, వివరణలకే పరిమితం కాకుండా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో చర్యలు చేపట్టి సుభాష్ నగర్ ప్రజలకు ఉపశమనం కల్పించాలి.

# ప్రజావాణికి 48 ఫిర్యాదులు

**ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 19 :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు రాజాగౌడ్,భుజంగరావు అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 48 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లతో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్,డీఆర్డీఓ సాయన్న,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు డిసిసి అధ్యక్షులు : నాగేష్ రెడ్డి

**ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 19 :** నిజామాబాద్ జిల్లా ప్రజలకు,అధికారులకు,అనధికారులకి,రైతులకు,నాయకులకు,యువతకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండుగను జరుపుకుంటాం.ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం, అభివృద్ధి తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# గుజరాత్ గడ్డ పై తెలంగాణ బతుకమ్మ సంబురాలు

**ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 19 :** బాలాజి నగర్ (జి.ఎచ్.బి) అసోసియేషన్,సిద్ధి వినాయక మందిర కమిటీ,పద్మశాలీ సమాజం,కల్పన ప్రియాంక టౌన్ కైలాస్ నగర్ సూరత్ వారి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవంలో స్థానిక తెలంగాణ మహిళలు అత్యదిక సంఖ్యలో పాల్గొన్నారు.మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ సాంప్రదాయ పాటలు పాడుతూ సంబురాలు జరిపారు.తెలుగు,గుజరాతి భాషల్లోని పాటలపై నారిమనులు నృత్యలు చేశారు.ఐతే తన కర్మభూమి రాష్ట్రమైన గుజరాత్ సూరత్ లో తమ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని ఎలుగెత్తి చాటుతున్న మహిళా లోకానికి నిర్వాహకులు అభినందించారు.ఈ కార్యక్రమనికి "తెలంగాణ వలస ప్రజల జె.ఏ.సి" ప్రతినిధి గోడీతాల లక్ష్మిపతి,సూరత్ పద్మ శాలి జనరల్ సమాజం అధ్యక్షుడు కోధునూరి శ్రీనివాస్,కార్యదర్శి తుమ్మ రమేష్,25వ వార్డు కార్పొరేటర్లు సి.జయేష్,ఎనగందుల కవిత,సంజయ్ భాయ్,సుష్మా పాటిల్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.మరోవైపు స్థానిక ప్రముఖులు అంబటి సత్యంరావు,రుద్ర మనోహర్,మోహనరావు,రుద్ర రవికుమార్,దూడం శివగణేష్,ఆడెపు వెంకన్న, చెన్న రమేష్,కొంగ భిక్షపతి,ఎనగందుల కర్ణాకర్,దాసరి వీరన్న లతోపాటు మహిళ ప్రతినిధులైన అంబటి పద్మ,వెంకటమ్మ,నిర్మల,సామల ఝాన్సీ,తుమ్మ పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏడో రోజుకు చేరిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె..

## నిరసన బతుకమ్మతో ప్రభుత్వానికి సిబ్బంది సవాల్!

- **వికారాబాద్‌లో ఉధృతంగా నిరవధిక సమ్మె**
- **ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్**
- **వైద్య సేవలకు ఆటంకం.. ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం ఆగదని స్పష్టం**

**ఉద్యమపోరు, వికారాబాద్, అక్టోబర్ 19 :** వికారాబాద్: న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం వికారాబాద్ జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్టు, పొరుగు సేవల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఏడో రోజుకు చేరుకుంది. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేశారు. బంగారు బతుకమ్మ సంబరాలు జరుగుతున్న వేళ, ధర్నా శిబిరంలో నిరసన బతుకమ్మను ఆడి తమ గోడును వినూత్నంగా చాటుకున్నారు.ఏళ్ల తరబడి ఆరోగ్యశాఖలో కీలక సేవలందిస్తున్న తమను ఇప్పటికైనా ఉద్యోగాల్లో క్రమబద్ధీకరించాలని, శాశ్వత ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న తమకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. చాలాకాలంగా సేవలందిస్తున్నప్పటికీ తమకు ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగ వేళ కూడా కుటుంబాలను పక్కనపెట్టి ఆందోళన బాట పట్టాల్సి రావడం తమ దుస్థితికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సమ్మెలో పల్లె దవాఖానాలు, బాలల ఆరోగ్య పరిరక్షణ విభాగం, నర్సింగ్, రెండో ఏఎన్ఎంలు, ప్రయోగశాల సాంకేతిక నిపుణులు, శస్త్రచికిత్స సహాయకులు, ఔషధ విక్రేతలు, టీ హబ్, ప్రత్యేక శిశు సంరక్షణ విభాగాల సహాయక సిబ్బంది, సమాచార నమోదు సిబ్బంది, భద్రతా, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 వేల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటుండటంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాంత ప్రజారోగ్య కేంద్రాల్లో వైద్య సేవలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని ఉద్యోగ సంఘాలు పేర్కొంటున్నాయి.ప్రజారోగ్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న తమ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్చలు జరపాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. కేవలం హామీలతో కాకుండా, తమ డిమాండ్ల పరిష్కారానికి స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వచ్చే వరకు నిరవధిక సమ్మెను విరమించేది లేదని సంయుక్త కార్యాచరణ సమితి ప్రతినిధులు స్పష్టం చేశారు.

# తలకొండపల్లి మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ గారు వైకుంఠ రథాన్ని అందించిన వార్తను సాక్షి దినపత్రిక శైలి (Sakshi Style) లో,

## ఆకర్షణీయమైన హెడ్డింగ్‌తో క్రింద ఇవ్వడం జరిగింది.

- **మానవత్వమే మిన్న: తలకొండపల్లికి వైకుంఠ రథం విరాళం**
- **సొంత నిధులు వెచ్చించిన మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ**
- *** ఘనంగా ప్రారంభించిన ఉప్పల వెంకటేష్**

**ఉద్యమపోరు, తలకొండపల్లి, అక్టోబర్ 19 :** ప్రజా సేవలో తామెప్పుడూ ముందే ఉంటామని తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ మరోసారి నిరూపించుకున్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రజల సౌకర్యార్థం ఆమె తన సొంత నిధులను వెచ్చించి కొనుగోలు చేసిన 'వైకుంఠ రథాన్ని' (పాడె వాహనం) సోమవారం గ్రామానికి విరాళంగా అందించారు.ఈ వైకుంఠ రథాన్ని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఈ వాహనాన్ని అధికారికంగా గ్రామ ప్రజల వినియోగానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ.. సమాజం పట్ల బాధ్యతతో, సొంత ఖర్చులతో ఇలాంటి సేవా కార్యక్రమానికి పూనుకోవడం అభినందనీయమన్నారు. అంతిమ యాత్రలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ రథం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ కోటీశ్వర్, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, స్థానిక యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పద్మ నరసింహ సేవా గుణాన్ని కొనియాడారు.

# స్వేచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన

## ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

**ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 19 :** సోమవారం నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్వేచ్ఛా రథాన్ని అడిషనల్ కలెక్టర్ భుజంగ రావు జెండా ఊపి ప్రారంభించారు. వెట్టిచాకిరీపై అవగాహన పెంపొందించడంతో పాటు టోల్‌ఫ్రీ బాండెడ్ లేబర్ హెల్ప్‌లైన్:080-69434343 ద్వారా ఫిర్యాదుల నమోదును మరింత బలోపేతం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబడింది.వెట్టిచాకిరి నిర్మూలన కోసం రూపొందించిన ప్రచార పోస్ట్ ని రిలీజ్ చేసారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ డిసిఎల్ శ్రావణి,సహాయ కార్మిక అధికారులు నరేందర్ రాజ్,నవీన్,సిబ్బంది,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ సురేష్,బిడబ్ల్యుఓ సౌందర్య,డిసిపిఓ చైతన్య,సిబ్బంది,ఐజేయంప్రతినిధులు దీపక్,మెరెక్కా,కళా బృందాలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎవరికైనాఎక్కడైనా పని చేసే చోట నిర్బంధంగా పని చేయించుకున్నా,పని ప్రదేశంలో స్వేచ్ఛ లేకుండా బలవంతంగా పని చేయించుకుంటే 080-69434343 టోల్ ఫ్రీ నంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని అధికారులు తెలిపారు.అందరం కలిసి వెట్టిచాకిరీ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుదాం అని అన్నారు.

# జిల్లా ప్రజలకు ప్రముఖుల విజయదశమి శుభాకాంక్షలు

**ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 19**
విజయ దశమి వేడుకను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని,చేపట్టిన ప్రతీ కార్యం విజయవంతం కావాలని అభిలషించారు. విజయ దశమి వేళ అన్ని వర్గాల వారు సుభిక్షంగా,సుఖ సంతోషాలతో జీవనాలు

వెళ్లదీయాలని ఆకాంక్షించారు.

# బీజేవైయం జిల్లా కార్యదర్శిగా ఇటికాల కుమారస్వామి

**ఉద్యమపోరు, హుస్నాబాద్, అక్టోబర్ 19 :**
బీజేపీ యువమోర్చా సిద్ధిపేట జిల్లా కార్యదర్శిగా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామానికి చెందిన ఇటికాల కుమారస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల నాగరాజు ఇటీవల ప్రకటించిన జిల్లా కమిటీలో ఆయనకు చోటు కల్పించారు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, బీజేవైయం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల నాగరాజు, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. యువత రాజకీయాల్లోకి వచ్చి బీజేపీలో చేరాలని పిలుపునిచ్చారు.

# టీ.జీ.పీ.ఎస్.సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## :కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

**ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 19 :**
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24,26వ తేదీలలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీ.బీ.టీ) విధానంలో జరుగనున్న పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.కాలుష్య నియంత్రణ మండలిలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ సైంటిస్టు (అనలిస్ట్),అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ ద్వారా ఈ నెల 24,26 తేదీలలో పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులతో సమీక్ష జరిపారు.పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. ..నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ సెంటర్ లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.24న అసిస్టెంట్ సైంటిస్టు పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్,మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని అన్నారు.26వ తేదీన కూడా అవే సమయాలలో అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉదయం,మధ్యాహ్నం రెండు సెషన్ లలో పరీక్షలు జరుగుతాయని వివరించారు. జిల్లాలో 24వ తేదీ నాటి పరీక్షకు 90 మంది అభ్యర్థులు,26వ తేదీ నాటి పరీక్షకు 190 మంది హాజరు కానున్నారని తెలిపారు.కాపీయింగ్,లీకేజీలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు.ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని,సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు అనుక్షణం నిశిత పర్యవేక్షణ జరుపుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.ఉదయం పరీక్షకు సంబంధించి ఉదయం 8.00 గంటల నుండే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని,9.30 గంటలకు గేట్లు మూసివేస్తారని,నిమిషం ఆలస్యం అయినా అనుమతించబడరని తెలిపారు.మధ్యాహ్నం సెకండ్ సెషన్ పరీక్షకు సంబంధించి 12.30 గంటల నుండి లోనికి అనుమతించడం జరుగుతుందని, 2.00 గంటలకు గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు.పరీక్షా కేంద్రం లోనికి మొబైల్ ఫోన్,పుస్తకాలు,ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వంటివి తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని,ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించామన్నారు.పరీక్షా సమయం ప్రారంభం నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్లకూడదని తెలిపారు. కాగా పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ విధుల్లో పాల్గొంటున్న అధికారులు, సిబ్బందికి సంబంధించిన బంధువులు ఎవరూ పరీక్ష రాయడం లేదని వారి నుండి ధృవీకరణ పత్రం తీసుకోవాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు.ఏ చిన్నపాటి అవాంతరం, గందరగోళానికి తావు లేకుండా సాఫీగా పరీక్షలు జరిగేలా అవసరమైన

అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.పరీక్ష కొనసాగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్కో ఎస్. ఈ ని ఆదేశించారు.సమయానుకూలంగా రవాణా వసతి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అదేవిధంగా పరీక్షా కేంద్రంలో వైద్య బృందాన్ని ఏర్పాటు చేయాలని,తాగునీరు,టాయిలెట్లు తదితర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.24మంది అభ్యర్థులకు ఒకరు చొప్పున ఇన్విజిలేటర్లను నియమించాలని, చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరు కూడా పరీక్షా కేంద్రం లోనికి సెల్ ఫోన్ తీసుకువెళ్లకూడదని స్పష్టం చేశారు. అధికారులు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పక్కాగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, ట్రైనీ కలెక్టర్ సురేష్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీపాద కాలనీలో వైభవంగా చండీ హోమం

- శ్రీ మహంకాళి సంస్థాన్‌లో ప్రత్యేక పూజలు.. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భవానీ స్వాములు

**ఉద్యమపోరు, మంథని, అక్టోబర్ 19 :** మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీలో గల శ్రీ మహంకాళి సంస్థాన్ అమ్మవారి సన్నిధిలో చండీ హోమం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భద్రయ్య గురుస్వామి, అరవింద్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భవానీ స్వాములు, భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. హోమం నిర్వహణతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా అమ్మవారిని భక్తితో కొలుస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకల్యాణం, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో వర్ధిల్లాలని భవానీ స్వాములు ఆకాంక్షించారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ చండీ హోమం కార్యక్రమంలో బండి మహేష్, మిడివెల్లి శ్రీనివాస్, భూకల రాజేష్, కందునూరి రవి, భూకల భాస్కర్, చీకట్ల మణికంఠ, చింతపట్ల అరుణ్, శనిగల రాకేష్, గుండా యశ్వంత్, సిల్వరీ అరవింద్, సిల్వరి సాయికుమార్, గుజ్జుల అభిషేక్, ఆకుల సిద్ధు, సూరంపూడి శ్రీనివాస్, బన్నీతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా....

- ధర్మాన్ని అనుసరించమని చెప్పే పండుగ దసరా......

**ఉద్యమపోరు, మహేశ్వరం, అక్టోబర్ 19 :** విపత్తుల నుండి కాపాడుతూఆ ఆదిపరాశక్తి కరుణా కటాక్షాలు మనందరిపై ఉంచాలని వేడుకుంటూ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు. సూరెడ్డి కృష్ణారెడ్డి గారు.. దసరా పండుగను పురస్కరించుకొని జల్ పల్లి 65వ డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జల్ పల్లి గ్రామం మాజీ సర్పంచ్ వర్యులు, మాజీ రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, మాజీ జల్ పల్లి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు, జిహెచ్ఎంసి జల్ పల్లి డివిజన్- 65 బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ. సూరెడ్డి కృష్ణారెడ్డి గారు. ఈ సందర్భంగా వారి సందేశము.రావణుడిపై శ్రీరాముడి గెలుపు..మహిషాసురుడిపై దుర్గాదేవి విజయం..అసత్యంపై సత్యం..చెడుపై మంచి..దుర్మార్గంపై ధర్మం గెలిచిన శుభదినం దసరా... ఈ పర్వదినాన ప్రతి ఇంటిలో సంతోషం,ప్రతి హృదయంలో ధైర్యం,ప్రతి జీవితమూ విజయపథంలో సాగాలని కోరుకుంటూ అసత్యంపై సత్యం, అజ్ఞానంపై జ్ఞానం,దుర్మార్గంపై ధర్మం గెలిచిన పర్వదినం – విజయదశమి. అమ్మ దుర్గమ్మ ఆశీస్సులతోమీ జీవితంలో విజయాలు, ఆనందాలు నిండిపోవాలి అని తెలిపారు .మీకు, మీ కుటుంబ సభ్యులకు దసరా శుభాకాంక్షలు అని వారి అమూల్యమైన సందేశం ఇచ్చారు

# గ్రామాభివృద్ధిలో సల్మాన్‌ఖాన్ సేవలు మరువలేనివి

- ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి... గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

**ఉద్యమపోరు, మంథని, అక్టోబర్ 19 :**
మహదేవ్‌పూర్ గ్రామాభివృద్ధికి మాజీ ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్ చేసిన సేవలు మరువలేనివని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఆయన స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో సోమవారం పాల్గొన్న పుట్ట మధూకర్ విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సల్మాన్‌ఖాన్ తమ మధ్య లేకపోవడం బాధాకరమని, గ్రామానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. మాటలకంటే చేతలే ముఖ్యమని తన ఆచరణతో చాటిచెప్పిన వ్యక్తి సల్మాన్‌ఖాన్ అని గుర్తుచేశారు. సర్పంచ్ నిర్ణయాలకు కట్టుబడి గ్రామాభివృద్ధి కోసం పనిచేసిన ఆయనలో నమ్మకం, ధైర్యం, ఉత్సాహం మెండుగా ఉండేవని కొనియాడారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు. స్థానిక క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. సల్మాన్‌ఖాన్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రతి సంవత్సరం నిర్వహించాలని, ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. టోర్నమెంట్ నిర్వహణకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ క్రీడాకారులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# మత సామరస్యాన్ని దెబ్బతీస్తున్న మోడీ ప్రభుత్వం

- సెక్యులర్ వ్యవస్థకు తూట్లు
- ముస్లింకి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలకై పోరాటం సాగించాలి
- ఇన్సాఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మహ్మద్ సలాం పిలుపు

**ఉద్యమపోరు, ఖమ్మం, ఏన్కూరు, అక్టోబర్ 19 :** దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా దగ్గర నుండి మతోన్మాదాన్ని పెంచి పోసిస్తూ, అన్నదమ్ములు లాగా కలిసుండాల్సిన హిందూ, ముస్లిం మధ్య విద్వేషాలను సృష్టిస్తూ, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుదని ఇదీ సెక్యులర్ వ్యవస్థకు ప్రమాదకరమని ఇన్సాఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మహ్మద్ సలాం కేంద్ర ప్రభుత్వన్ని హెచ్చరించారు. బురద రాఘవపురం గ్రామాల్లో జరిగిన ఇన్సాఫ్ గ్రామ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించకుండా, రూపాయి విలువ పతనం తో రోజూ, రోజూ కి దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అంబానీ, అదాని సంపద రోజూ రోజూ కి పెరుగుతుంటే సామాన్యుడు ఈ దేశంలో సామాన్యులు బ్రతక లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పరిపాలించడం చేత కానీ ప్రధాని దేశంలో ఉన్న హిందూ ముస్లిం మధ్య గొడవలను సృష్టిస్తూ ముస్లిం లు దేశ ద్రోహులుగా చిత్రీకరించి, దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాడు. దేశంలో ఉన్న ముస్లింలు చాలా దుర్భర పరిస్థితులను ఎదుర్కుంటున్నారు.సరైన తిండి లేక,ఉండటనికి ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు సరైన విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఎన్నికల్లో ఓట్ల కోసం వాడుకొని వదిలేస్తున్నాయి. హామీలను నెరవేర్చాలని డిమాండు చేస్తే దేశ ద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. సర్ పేరుతో ఉన్న ఓట్లను తీసివేస్తున్నారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుండి అక్రమ వలసదారులు , రోహింగాలు ఈ దేశలోకి వస్తున్నారని అంటున్నారు. సర్ పేరుతో ఎంత మందిని గుర్తించరో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పరిపాలన చేతకాక ముస్లిం లను శత్రువులుగా చూపే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రయత్నాలను దేశ ప్రజలు ముఖ్యంగా ముస్లింలు ఐక్యం ఎదుర్కోవాలని పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దొండపాటి రమేష్ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్,నాయకులు మల్కెంపాటి కోటేశ్వరరావు, ముస్లిం పెద్దలు,గ్రామ పాల్గొన్నారు.అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షురాలు గా నన్నే సాహెబ్,అధ్యక్ష కార్యదర్శులు స్క్. షకీల్, భషీర్ ఎన్నుకున్నారు.విరుతో పాటు 10 మందితో కమిటీని ఏర్పాటు చేశారు.

# డీజే తో డేంజర్

- డిజే సౌండ్ తో ఆగిన గుండె
- చెరువుమాధారంలో విషాదం
- ఒకే గ్రామంలో 9 డిజేల ఏర్పాటు

**ఉద్యమపోరు, ఖమ్మం, నేలకొండపల్లి, అక్టోబర్ 19 :** డీజే శబ్దంతో వినగానే ఊపు వస్తుంది. నిర్వహాకులకు విన సొంపుగా ఉన్నా, వినే వారికి మాత్రం డేంజర్ అది. ఒక్కోసారి అది ప్రాణంతకంగా కూడ మారే అవకాశం లేకపోలేదు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని చెరువుమాదారం గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల ముగింపు సందర్భంగా 15 కేంద్రాలలో బతుకమ్మ ను నిర్వహించారు. ముగింపు సందర్భంగా పోటీలు పడి డిజేలను ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవం లో పాల్గొనేందుకు మండలం లోని అప్పలనరసింహాపురం గ్రామానికి చెందిన యలగాల భారతి (50) అనే "తన సమీప బంధువుల ఇంటి వద్దకు వచ్చారు. గ్రామంలో జరిగేబతుకమ్మ సంబురాలలో పాల్గొన్నారు. అందరూ డిజే సౌండ్లతో ఆటా, పాటలతో సందడి చేస్తున్నారు. ఈ వేడుకలను చూసేందుకు వచ్చిన భారతి అత్యంత భయంకరమైన శబ్దం కలిగిన డిజే సౌండ్ కు భారతి కుప్పకూలింది. సహాచరులు వెంటనే వైద్యం కోసం నేలకొండపల్లి. తరలించారు. కానీ అప్పటికే మృతి చెందిందని వైద్యులు పేర్కొన్నారు. దసరా పండుగ కు అన్న ఇంటికి వచ్చిన భారతి డిజే సాండ్తో అనంతలోకాలకు వెళ్లింది. అప్పటి వరకు ఆనందోత్సవాలా మధ్య ఉన్న బతుకమ్మ సంబురాలు విషాదం అలుముకుంది. అమె మృతితో ఇటుచెరువుమాదారం, అటో అప్పలనరసింహాపురం లో విషాదం అలుముకుంది. గ్రామంలో ఒకే రోజు ఉత్సవం జరుపుతుండటంతో ఇక్కడ డిజేల కొరత ఉండటంతో ఏపీ నుంచి డిజేలు తెప్పించారు. ఉత్సవాల పేరుతో అత్యంత భయకరమైన డిజే సైండ్లతో గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తుంటే చిన్న పిల్లలు, వృద్ధులు, గుండె సంబంధిత జబ్బులు కలిగిన వారంతా ప్రాణాలను భయం గుప్పిట్లో పెట్టుకుని గడిపామని పలువురు పేర్కొంటున్నారు.--- పోలీసులు చెబుతున్నారు, వదిలేస్తున్నారు వినాయక చవితి, దుర్గాదేవి, బతుకమ్మ ఉత్సవం ఏదైనా సరే. డిజే లేకుంటే బంధువులు, స్నేహితులు వచ్చే పరిస్థితి లేదు. తాజాగా బతుకమ్మ, దుర్గాదేవి విగ్రహాల వద్ద డిజేలతో నృత్యాలు, ఆటా, పాటలతో సందడి చేస్తున్నారు. సందడి బాగానే ఉంది. కానీ అది ప్రమాదకరంగా మారుతుంది. వేడుకలకు డీజేలకు అనుమతి లేదని పోలీసులు హెచ్చరించి వదిలేస్తున్నారు. దీంతో నిర్వహాకులుపాటలతో సందడి చేస్తున్నారు. సందడి బాగానే ఉంది. కానీ అది ప్రమాదకరంగా మారుతుంది. వేడుకలకు డీజేలకు అనుమతి లేదని పోలీసులు హెచ్చరించి వదిలేస్తున్నారు. దీంతో నిర్వహాకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. చెరువుమాధారం లో ఇంత పెద్ద ఎత్తున డిజేలు ఎలా పెట్టారు. వారికి అనుమతి ఉందా ఓ మహిళ మృతి కి కారకులు ఎవరూ అనే ప్రశ్న అందరిని వేదిస్తుంది.

# టీజీపీఎస్సీ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి : టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం

- అక్టోబర్ 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-II), అక్టోబర్ 26న అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పరీక్షలు
- పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్‌కు అనుమతి లేదు
- ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న ఇన్విజిలేటర్‌ను నియమించాలి
- విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా, అభ్యర్థులకు త్రాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలి
- పరీక్షల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి
- టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన టీజీఎస్పిసి చైర్మన్

**ఉద్యమపోరు, ఖమ్మం, అక్టోబర్ 19 :** తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో ఉద్యోగ నియామకాల కోసం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అక్టోబర్ 24, 26 తేదీల్లో నిర్వహించనున్న పరీక్షలకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, అభ్యర్థుల తనిఖీలు, సాంకేతిక సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ఇతర మౌళిక వసతులపై టీజీపీఎస్సీ చైర్మన్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, అదనపు డిసీపీ రామానుజన్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ సుమారు ఏడాదిన్నర విరామం అనంతరం ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలు మళ్లీ ప్రాధాన్యత సంతరించుకున్నాయని, ఇకపై వరుసగా పలు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలకు దేశవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత ఉందని, చిన్నపాటి పొరపాటు జరిగినా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరిధిలో అక్టోబర్ 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-II), అక్టోబర్ 26న అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలను ఎంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తామో, ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలను కూడా అంతే బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో జిల్లా కలెక్టర్లదే కీలక బాధ్యత అని, ప్రతి అధికారి తనకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో చిన్నపాటి లోపం జరిగినా అది మొత్తం యంత్రాంగం వైఫల్యంగా పరిగణించబడుతుందని తెలిపారు.

**ప్రశ్నపత్రాల భద్రతకు పటిష్టమైన సాంకేతిక చర్యలు**

ప్రశ్న పత్రాల లీకేజీకి ఎలాంటి అవకాశం లేకుండా టీజీపీఎస్సీ అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోందని చైర్మన్ తెలిపారు. పరీక్షకు కొద్ది గంటల ముందు మాత్రమే ప్రశ్న పత్రాలను ఖరారు చేసే విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. అభ్యర్థులు పరీక్ష సమయం లోనే ప్రశ్నపత్రాన్ని మొదటిసారిగా చూసేలా అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కమిషన్‌కు చెందిన వ్యక్తులు సహా మరెవరూ అభ్యర్థి కంటే ముందుగా ప్రశ్నపత్రాన్ని చూసే అవకాశం లేకుండా సాంకేతిక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.కంప్యూటర్ ఆధారిత పరీక్షల్లో అభ్యర్థులకు ప్రశ్నపత్రం మొత్తం ఒకేసారి కనిపించదని, కొన్ని ప్రశ్నలను మాత్రమే చూసే అవకాశం ఉంటుందని వివరించారు. పరీక్షలోని ప్రశ్నలు బయటకు వెళ్లకుండా సాంకేతిక భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

**పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**

పరీక్షా కేంద్రాల్లో పోలీసు బందోబస్తు, అభ్యర్థుల తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని చైర్మన్ ఆదేశించారు. అభ్యర్థులతో పాటు పరీక్షల నిర్వహణలో విధులు నిర్వహించే సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు, తనిఖీ కోసం వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకు రాకూడదని స్పష్టం చేశారు.చీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే నిర్దేశిత నిబంధనల ప్రకారం సెల్‌ఫోన్ వినియోగానికి సంబంధించిన వెసులుబాటు ఉంటుందని, ఆ వినియోగం కూడా పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఇతరులతో ఏదైనా సమాచారం పంచుకోవాల్సి వస్తే చీఫ్ సూపరింటెండెంట్ ద్వారానే మాట్లాడాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరు కూడా సెల్‌ఫోన్లు వినియోగించకుండా కఠినంగా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియమించాలని, ఇన్విజిలేటర్లకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఇన్విజిలేటర్లు సెల్‌ఫోన్లు తీసుకురావడం లేదా వినియోగించడం చేయకూడదని తెలిపారు.

**పరీక్షల నిర్వహణకు నిరంతర విద్యుత్ సరఫరా**

పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం తలెత్తకుండా సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని చైర్మన్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, విద్యుత్ కోతలు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ముందుగానే గుర్తించి నియమించాలని, పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్లు, ఇతర సాంకేతిక పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

**అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి**

పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు చైర్మన్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు కనీసం గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఉదయం 9-30, మధ్యాహ్నం 2-00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ నిబంధనపై అభ్యర్థులకు ముందుగానే అవగాహన కల్పించేలా పత్రికలు, ఇతర మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రస్తుతం బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నామని, రానున్న నెలల్లో ముఖ గుర్తింపు విధానాన్ని కూడా వినియోగించనున్నట్లు తెలిపారు.

**అభ్యర్థుల తనిఖీలకు ప్రత్యేక ఏర్పాట్లు**

పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల తనిఖీలకు అవసరమైన సిబ్బందిని నియమించాలని చైర్మన్ సూచించారు. మహిళా అభ్యర్థుల తనిఖీల కోసం మహిళా పోలీసులను ప్రత్యేకంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫ్రిస్కింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, అనుమతిలేని వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి అవసరమైన రవాణా ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అస్వస్థతకు గురైన అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలోనే ప్రాథమిక చికిత్స పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రాన్ని విడిచి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. పరీక్ష సమయంలో ఏ అభ్యర్థి అయినా అస్వస్థతకు గురైతే పరీక్షా కేంద్రంలోనే ప్రాథమిక చికిత్స అందించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి మానవీయ మినహాయింపులకు అవకాశం ఇవ్వకూడదని, నిబంధనలను అందరికీ సమానంగా అమలు చేయాలని సూచించారు.

**పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ర్యాలీలు, ధర్నాలకు అనుమతి లేదు**

పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ధర్నాలు, ర్యాలీలు, రాజకీయ, ప్రాంతీయ లేదా ఇతర సభలకు అనుమతులు ఇవ్వకూడదని చైర్మన్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం నియామక పరీక్షల పారదర్శక నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిందని, అభ్యర్థుల్లో టీజీపీఎస్సీపై నమ్మకం పెరిగేలా పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని తెలిపారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పరీక్షకు 7 కేంద్రాల్లో మొదటి రోజు 1,554 మంది అభ్యర్థులు, రెండో రోజు 1,335 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న సిబ్బందిని గుర్తించి నియమించనున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లను గుర్తించాలని, ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న సిబ్బందిని నియమించాలని సూచించారు.పోలీసు శాఖ ఆధ్వర్యంలో అభ్యర్థుల తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలని, మహిళా అభ్యర్థుల తనిఖీలకు మహిళా పోలీసులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి వస్తువులు వెళ్లకుండా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సెల్‌ఫోన్ల వినియోగంపై కఠినమైన నియంత్రణ ఉండాలని ఆదేశించారు. సెల్‌ఫోన్లను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకుండా కఠినంగా అమలు చేయడం ద్వారా అనేక సమస్యలను నివారించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో పాల్గొనే ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని, విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలనే విషయాన్ని మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష ప్రారంభ సమయానికి అరగంట ముందుగానే గేట్లు మూసివేయనున్న విషయాన్ని ముందుగానే అభ్యర్థులకు తెలియజేయాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో త్రాగునీటి సదుపాయం కల్పించాలని, అవసరమైన వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అక్టోబర్ 24, 26 తేదీల్లో నిర్వహించనున్న పరీక్షలను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీఓ ఎ. శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఇ శ్రీనివాసా చారి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మెడికల్ షాపుల జోరు, ఔషధ నియంత్రణ అధికారుల నిఘా ఏది?

- అర్హతలు ఉన్నాయా? అనుమతులు సక్రమమేనా? నిబంధనలు పాటిస్తున్నారా?
- ప్రజల ప్రాణాలతో చెలగాటమా? మెడికల్ షాపులపై సమగ్ర తనిఖీలు ఎప్పుడు?

**ఉద్యమపోరు, ఖమ్మం, అక్టోబర్ 19 :** ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఔషధాల విక్రయం అత్యంత బాధ్యతతో కూడుకున్న వ్యవహారం. వైద్యుల సూచనలు, ఫార్మసీ నిపుణుల పర్యవేక్షణ, ఔషధాల నాణ్యత, సరైన నిల్వ విధానాలు.. ఇవన్నీ ప్రజల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. అలాంటి వైద్య రంగానికి అనుబంధంగా ఉన్న మెడికల్ షాపుల నిర్వహణలో నిబంధనలు పాటించడం అత్యంత అవసరం.అయితే ఖమ్మం జిల్లాలో కొత్త మెడికల్ షాపులు పెరుగుతున్న నేపథ్యంలో వాటి అనుమతులు, ఫార్మసిస్ట్‌ల అర్హతలు, ఔషధాల విక్రయ విధానాలు, అధికారుల తనిఖీలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రతి దుకాణం నిబంధనల ప్రకారమే నడుస్తోందా? అనుమతులు ఇచ్చిన తర్వాత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తున్నారా? ఉల్లంఘనలు గుర్తిస్తే చర్యలు తీసుకుంటున్నారా?ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఉంది.--- షాపు పెట్టడమే ముఖ్యం కాదు, ప్రజల ఆరోగ్యమే ముఖ్యంమెడికల్ షాపు ఏర్పాటు చేయాలంటే సంబంధిత ఔషధ నియంత్రణ అధికారుల నుంచి అవసరమైన లైసెన్సులు పొందాలి. వర్తించే నిబంధనల ప్రకారం అర్హత కలిగిన రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ సేవలు అందుబాటులో ఉండాలి. ఔషధాలను నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం నిల్వ చేయాలి. ప్రిస్క్రిప్షన్ అవసరమైన మందులను చట్టానికి విరుద్ధంగా విక్రయించకూడదు.కానీ దుకాణం ఏర్పాటు చేసినవారికి ఔషధాలపై తగిన అవగాహన ఉందా? అర్హత కలిగిన ఫార్మసిస్ట్ నిజంగా విధుల్లో ఉన్నారా? మందుల నిల్వ, గడువు తేదీలు, బిల్లింగ్, ప్రిస్క్రిప్షన్ నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలను అధికారులు నిరంతరం పరిశీలించాలి.మెడికల్ షాపు వ్యాపారం కావచ్చు. కానీ ఔషధాల విక్రయం ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన బాధ్యత. లైసెన్సులు ఇచ్చిన తర్వాత అధికారుల బాధ్యత ముగిసినట్టేనా?మెడికల్ షాపుకు లైసెన్స్ మంజూరు చేయడం ఒక దశ మాత్రమే. ఆ తర్వాత కూడా దుకాణం నిబంధనలకు అనుగుణంగా నడుస్తోందో లేదో పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఖమ్మం జిల్లాలోని మెడికల్ షాపులపై సంబంధిత అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించాలి. లైసెన్సుల వివరాలు, ఫార్మసిస్ట్‌ల అర్హతలు, ఔషధాల నిల్వ పరిస్థితులు, గడువు ముగిసిన మందుల నిర్వహణ, ప్రిస్క్రిప్షన్ ఆధారిత విక్రయాలపై తనిఖీలు చేపట్టాలి.నిబంధనలను ఉల్లంఘించే దుకాణాలను గుర్తించి, ఉల్లంఘన తీవ్రతను బట్టి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.--- మామూళ్ల ఆరోపణలపై విచారణ జరగాలి కొన్ని మెడికల్ షాపులకు అనుమతులు ఎలా మంజూరవుతున్నాయి? లైసెన్సుల జారీ, పునరుద్ధరణ, తనిఖీల ప్రక్రియల్లో పారదర్శకత ఉందా? నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తితే వాటిని నిర్లక్ష్యం చేయకూడదు.అధికారులపై మామూళ్ల ఆరోపణలు వినిపిస్తే వాటిపై ఆధారాలతో విచారణ జరగాలి. అయితే ఆధారాలు లేకుండా ఏ అధికారి అవినీతికి పాల్పడ్డారని నిర్ధారించడం సరికాదు.నిజాయితీగా పనిచేసే అధికారులకు అనుమానాల నుంచి విముక్తి కల్పించాలన్నా, తప్పు చేసినవారిపై చర్యలు తీసుకోవాలన్నా పారదర్శక విచారణే మార్గం.--- డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఏం చేస్తున్నారు?ఖమ్మం జిల్లాలోని మెడికల్ షాపుల నిర్వహణపై సంబంధిత డ్రగ్స్ కంట్రోల్ అధికారులు సమగ్ర సమీక్ష నిర్వహించాలి.జిల్లాలో ప్రస్తుతం ఎన్ని మెడికల్ షాపులకు చెల్లుబాటు అయ్యే లైసెన్సులు ఉన్నాయి?గత నాలుగేళ్లలో ఎన్ని కొత్త లైసెన్సులు మంజూరు చేశారు?ఎన్ని షాపులను తనిఖీ చేశారు?నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి ఎన్ని కేసులు నమోదు చేశారు?గడువు ముగిసిన లేదా నాణ్యతా ప్రమాణాలు పాటించని మందులను ఎక్కడైనా గుర్తించారా?ప్రిస్క్రిప్షన్ నిబంధనలను ఉల్లంఘించిన షాపులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు?ఫార్మసిస్ట్‌ల అర్హతలు, విధుల నిర్వహణను ఎలా తనిఖీ చేస్తున్నారు?ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఎంతమేర చర్యలు తీసుకున్నారు? ఈ వివరాలను వెల్లడిస్తే జిల్లాలో ఔషధ నియంత్రణ వ్యవస్థ పనితీరుపై ప్రజలకు స్పష్టత లభిస్తుంది.--- ప్రజల ప్రాణాల విషయంలో నిర్లక్ష్యానికి తావుండకూడదుతప్పుడు మందులు, నాణ్యత లేని ఔషధాలు, గడువు ముగిసిన మందులు, నిబంధనలకు విరుద్ధమైన విక్రయాలు ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారవచ్చు. అందుకే మెడికల్ షాపుల పర్యవేక్షణను సాధారణ వ్యాపార తనిఖీలుగా చూడకూడదు.అధికారులు కేవలం ఫిర్యాదులు వచ్చినప్పుడే స్పందించకుండా, ప్రమాద స్థాయిని బట్టి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. ఉల్లంఘనలు గుర్తిస్తే తగిన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం చేసే వారిని అనవసరంగా ఇబ్బంది పెట్టకుండా పారదర్శకంగా వ్యవహరించాలి.--- ఉన్నతాధికారులు స్పందించాలి, సమగ్ర తనిఖీలు చేపట్టాలి ఖమ్మం జిల్లాలో మెడికల్ షాపుల నిర్వహణపై వస్తున్న ప్రశ్నలకు సంబంధిత డ్రగ్స్ కంట్రోల్ అధికారులు సమాధానం చెప్పాలి. లైసెన్సుల మంజూరు నుంచి క్షేత్రస్థాయి తనిఖీల వరకు మొత్తం వ్యవస్థను సమీక్షించాలి. నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు సాగిస్తున్న దుకాణాలు ఉంటే వాటిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థలో నిర్లక్ష్యానికి చోటు ఉండకూడదు. అనుమతులు ఉన్నాయంటే సరిపోదు.. నిబంధనల అమలు కూడా నిరంతరం పర్యవేక్షించాలి.ఖమ్మం జిల్లాలో మెడికల్ షాపులపై సమగ్ర తనిఖీలు ఎప్పుడు ప్రారంభమవుతాయి? లైసెన్సులు, ఫార్మసిస్ట్‌ల అర్హతలు, ఔషధాల విక్రయాలపై అధికారులు ఎప్పుడు స్పష్టమైన నివేదిక విడుదల చేస్తారు? ప్రజల్లో తలెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత యంత్రాంగంపై ఉంది.

# ప్రతి ఫిర్యాదు దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ

- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్

**ఉద్యమపోరు, ఖమ్మం, అక్టోబర్ 19 :** ప్రతి ఫిర్యాదు దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. రఘునాథ పాలెం మండలం బూడిదెంపాడు గ్రామానికి చెందిన కే సంపత్ కుమార్, తన భార్య బానోతు సోనాలీ పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర గ్రామానికి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ జూన్ 9 2025న రోడ్డు ప్రమాదంలో మరణించారని, ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన పెన్షన్, ఇన్సూరెన్స్ డబ్బులు ఇంకా అందలేదని, తమ చెల్లింపులకు సంబంధించిన ఫైలు ఎంపీడీవో కార్యాలయం నుంచి పంపలేదని తెలిసిందని, తమకు కారుణ్య నియామకం కూడా ఇంకా కాలేదని తమ పరిస్థితిని అర్థం చేసుకొని ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు అదేవిధంగా కారుణ్య నియమాకం అయ్యే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం నగరం బుర్హాన్ పురంకు చెందిన క్షత్రివాణి బాయి సర్వేనెంబర్ 4/అ/1/1/2 లో గల బోరుబావి మీటర్ తన తండ్రి పేరు మీద ఉందని ఆ భూమి తనకు రిజిస్ట్రేషన్ చేశారని తన తండ్రి మరణించారని, మీటర్ పేరు మార్చాలని అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ చర్యలు తీసుకోవడంలేదని, విద్యుత్ మీటర్ తన పేరుకు మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత ఎన్పీడీసీఎల్ ఇంజనీరింగ్ అధికారీకి రాస్తూ వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదుపు కలెక్టర్ ఆదేశించారు. రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామానికి చెందిన కృష్ణయ్య, తనకు గ్రామంలో 700 చదరపు గజముల స్థలం ఉందని, అందులో తన ఇద్దరు కుమారులు ఇండ్లు నిర్మించుకున్నారని, తన కుమారులు తనను చూడటం లేదని, తన సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలి : రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- నీటిని పొదుపుగా వాడుకోవాలి
- ఈర్లపూడి చెరువును పరిశీలించిన మంత్రి

**ఉద్యమపోరు, ఖమ్మం, అక్టోబర్ 19 :** నీటిని పొదుపుగా, జాగ్రత్తగా వాడుకోవాలని, తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి సోమవారం రఘునాథపాలెం మండలం ఈర్లపూడి చెరువును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగార్జున సాగర్ జలాల ఆధారంగా, మంచుకొండ లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేసి ఈర్లపూడి చెరువును నింపడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉన్నందున, రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే సమీప కాలంలో వర్షాలు పడే సూచనలు తక్కువగా ఉన్నందున నీటిని ఎంతో జాగ్రత్తగా, పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెరువులోని నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ వాడుకోవాలని సూచించారు. రైతులు నీటి అవసరం చాలా తక్కువతో సాగయ్యే ఆరుతడి పంటలు సాగు చేయాలని, వరి, మొక్కజొన్న లాంటి పంటలు సాగుచేయవద్దని సూచించారు. ఎల్నినో ప్రభావంతో వర్షాలు పడకపోవడంతో పాటు, ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు ఉన్నాయని, నీరు, కరంట్ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని మంత్రి అన్నారు. ప్రజలకు, పశు పక్ష్యాదులకు త్రాగునీరు ఎంతో ముఖ్యమని, నీటిని, కరంట్ ను పొదుపుగా వాడుకోవాలని మంత్రి తెలిపారు. ఈ పర్యటనలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# వైరా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం
- వైరా మున్సిపాలిటీ పరిధిలో విలీనమైన గ్రామాలతోపాటు పట్టణ పేదలకు ఉపాధి పని కల్పించాలి
- 14 రకాల నిత్యావసర వస్తువులు చౌక దుకాణాల ద్వారా పేదలకు పంపిణీ చేయాలి
- ప్రజావాణిలో స్థానిక తహసీల్దార్ సిహెచ్ సురేష్ బాబుకు వినతి

**ఉద్యమపోరు, ఖమ్మం, వైరా, అక్టోబర్ 19 :** వైరా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సోమవారం ప్రజావాణిలో స్థానిక తహసీల్దార్ సిహెచ్ సురేష్ బాబుకు తెలంగాణ రైతు సంఘం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్మ్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వైరా సాగనీటి ప్రాజెక్టును దృష్టిలో పెట్టుకొని వైరా కరువు మండలంగా ప్రకటించకపోవడం బాధాకరం అన్నారు* ఖరీఫ్ సీజన్ లో వర్షాలు పడక పోవడంతో వైరా మండలంలోని నల్ల చెరువు (సోమవరం) నిండక దాదాపు 100 ఎకరాల భూమిలో వరి పంట వేయలేదని, దీంతోపాటు వైరా ప్రాజెక్టు నుండి సాగునీరు వస్తుందా రాదా అనే సందేహంతో ప్రాజెక్టు రైతులు వరి విత్తనాలు ఆగస్టు చివర నుంచి సెప్టెంబర్ 15 దాకా చల్లుకున్నారని, ఆలస్యం అయినా సన్న రకాలకు బోనస్ వస్తుందని రైతులంతా సన్న రకాలు చల్లడం వలన చివర భూములకు నీరు అందక చివరకు పూర్తిస్థాయిలో పంట చేతికి వచ్చే అవకాశం లేదని, దీనివలన ప్రాజెక్టు రైతులకు వందల ఎకరాల పంట నష్టం జరుగుతుందని, దీర్ఘకాలంలో జరిగే నష్టాన్ని అంచనా వేయకుండా, సాగునీటి అవకాశం ఉందని పైపైన చూచి వైరా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం సరైనది కాదని అన్నారు. వర్షాలు లేక కలుపులు ఎక్కువగా రావడం వలన కలుపు మందులు కొట్టి పెట్టుబడి కూడా బాగా పెరిగిందని, అందువలన రెవెన్యూ, వ్యవసాయ అధికారులు పూర్తిస్థాయిలో చివర భూముల వరకు సమగ్ర పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని, అదే విధంగా ఈ ఖరీఫ్ లోనేకాదు ఈ కరువు ప్రభావం వ్యవసాయం, పేద ప్రజలపై ఎక్కువగా ఉంటుందని ప్రభుత్వమే లెక్కలు చెబుతుందని, అందువలన వైరా మున్సిపాలిటీలో వీలినమైన గ్రామాలతో పాటు పేదలకు ఉపాధి పని కల్పించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం పేదలకు 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, తెలంగాణ రైతు సంఘం పట్టణ కార్యదర్శి కొంగర సుధాకర్, నాయకులు పైడిపల్లి సాంబశివరావు గుడిమెట్ల రజిత, బాజోజు రమణ, కిలారి శ్రీనివాసరావు, ఎస్.కె నాగుల్ పాషా, కారుమంచి జయరాజు, ముత్తమాల విజయరాజు, వెదుల పుల్లయ్య, రుద్రాక్షల వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు : పోలీస్ కమిషనర్

**ఉద్యమపోరు, నిజామాబాద్, సెప్టెంబర్ 19 :** నిజామాబాద్ జిల్లా ప్రజలందరికి పోలీస్ శాఖ తరుపున పోలీస్ కమిషనర్ "విజయ దశమి శుభాకాంక్షలు" తెలుపుతు,దుష్ట శక్తుల పై విజయానికి సంకేతముగా జరుపుకునే ఈ పండుగను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరు ఐక్యత,సమగ్రతల కోసం కృషి చేయాలని,ఈ సంవత్సరకాలంలో వారి వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషములతో ఉండాలని కోరారు.నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్ పరిధిలలో శాంతి భద్రతలకు,మత విద్వాంసాలకు తావు ఇవ్వకుండా అందరు సహకరించవలెను అని అన్నారు.ఎల్లప్పుడు ప్రజలు,పోలీస్ సిబ్బంది స్నేహ పూర్వకంగా,సోదర స్వభావముతో మెలుగగలరు అని ఆయన అన్నారు.

# రావణ దహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని ఎంపీ ఈటల రాజేందర్ గారికి ఆహ్వానం

**ఉద్యమపోరు, గడ్డి అన్నారం, అక్టోబర్ 19 :** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, వీర్ సావర్కర్ యువజన మంచ్ ఆధ్వర్యంలో రేపు (అక్టోబర్ 20, 2026) సాయంత్రం 6 గంటలకు వివేకానంద నగర్ బస్ స్టాప్ వద్ద నిర్వహించనున్న రావణ దహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ గారిని వీర్ సావర్కర్ యువజన మంచ్ వ్యవస్థాపకులు, గడ్డిఅన్నారం డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి,ఈరోజు ఉదయం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ గారికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం వీర్ సావర్కర్ యువజన మంచ్ ఆధ్వర్యంలో నిర్వహించే దసరా వేడుకల్లో భాగంగా రావణ దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు దాసరి జయప్రకాష్, బీజేపీ నాయకులు సతీష్ చారీ, టింకు, వంశీ గంగపుత్ర, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సందడిగ మారిన దసరా సంబరాలు : తలకొండపల్లిలో ఘనంగా షార్ట్‌పుట్ పోటీలు

**ఉద్యమపోరు, తలకొండపల్లి, అక్టోబర్ 19 :** విజయదశమి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రమైన తలకొండపల్లి గ్రామంలో నిర్వహించిన షార్ట్‌పుట్ క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.దసరా సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ క్రీడా ప్రాంగణం యువకుల కేరింతలు, గ్రామస్తుల కోలాహలంతో సందడిగా మారింది.ముఖ్య అతిథులుగా ప్రజాప్రతినిధులుఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన ప్రముఖ ప్రజాప్రతినిధులు,నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతి, ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్, మరియు నాల్గవ వార్డు మెంబర్ వెంకటేష్ యాదవ్ హాజరై పోటీలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండుగ వేళల్లో ఇలాంటి గ్రామీణ క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల యువతలో దాగివున్న ప్రతిభ వెలుగుచూడటమే కాకుండా, గ్రామాల్లో ఐకమత్యం పెరుగుతుందని కొనియాడారు. ఈ పోటీల్లో గ్రామ నాయకులు, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఉత్కంఠభరిత పోరు..విజేతలు వీరే!తీవ్ర పోటీ మధ్య సాగిన ఈ షార్ట్‌పుట్ పోటీలలో క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.ప్రథమ బహుమతి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బోళ్ల చంటి మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు.ఇటముని వెంకటేష్ యాదవ్ చేతుల మీదుగా విజేతకు రూ.3,000 నగదు బహుమతిని అందజేశారు.ద్వితీయ బహుమతి: ద్వితీయ స్థానంలో నిలిచిన ఈసరి బాలకృష్ణకు కడీల జంగయ్య రూ.1,500 నగదు బహుమతిని ప్రదానం చేశారు.తృతీయ బహుమతి: మూడవ బహుమతి సాధించిన పెరుమళ్ళ బబ్లుకు ఈసరి బాలకృష్ణ రూ. 1,000 నగదు పురస్కారాన్ని అందజేశారు.సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలుఈ క్రీడా వేడుకను ఇంతటి ఘన విజయవంతం చేయడానికి ప్రత్యేకంగా సహకరించిన స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ పి.డి (P.D) పాండు , అలాగే ప్రత్యేక చొరవ తీసుకున్న బోల శ్రీనివాస్, ఈసరి శ్రీకాంత్ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

**ఉద్యమపోరు, ఖమ్మం, అక్టోబర్ 19 :** ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలోఆదివారం నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య , కందాల ఉపేందర్ రెడ్డి తో పాటు పార్టీ ముఖ్య నేతలతో కలిసి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాలుపంచుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు పార్టీ కార్యాలయంలో పండుగ శోభను సంతరించుకున్నాయి.

# దసరా శుభాకాంక్షలు తెలిపిన జుబేర్ పాషా

**ఉద్యమపోరు, గజ్వేల్, అక్టోబర్ 19 :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రభుత్వ అధికారులు, ఇతర ప్రముఖులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఏజెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్ పాషా విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగను ప్రజలందరూ సంతోషంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని అన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, సమృద్ధి వెల్లివిరియాలని జుబేర్ పాషా ఆకాంక్షించారు.

# వందేళ్ల వైకుంఠధామం అభివృద్ధికి అడ్డంకులెందుకు?

- ఒకరి అభ్యంతరంతో ఊరి అభివృద్ధికి బ్రేకులా?
- ప్రజాప్రయోజనాలే ముఖ్యం.. అభివృద్ధికి పరిష్కారమే మార్గం!

**ఉద్యమపోరు, నేరేడ్‌మెట్, అక్టోబర్ 19 :** వందేళ్ల చరిత్ర కలిగిన నేరేడ్‌మెట్ గౌడ వైకుంఠధామం అభివృద్ధి పనులకు ఇంకా అడ్డంకులు తొలగకపోవడంపై గౌడ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.1.07 కోట్లతో అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధమైనప్పటికీ, అభ్యంతరాల కారణంగా పనులు ముందుకు సాగకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఒకరి అభ్యంతరం కారణంగా ప్రజల ఉమ్మడి అవసరాలకు సంబంధించిన అభివృద్ధి పనులు ఎంతకాలం నిలిచిపోవాలని వారు ప్రశ్నిస్తున్నారు.అభ్యంతరాలతో అభివృద్ధి నిలిచిపోవాలా?వైకుంఠధామం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని గతంలో అధికారులను కోరారు. దీంతో అధికారులు రూ.1.07 కోట్లతో అంచనాలు సిద్ధం చేశారు. అయితే న్యూ విద్యానగర్ కాలనీకి చెందిన రామలింగారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయడంతో పనుల ప్రక్రియకు ఆటంకం ఏర్పడిందని గౌడ సంఘం నాయకులు తెలిపారు.వైకుంఠధామం పరిసరాల్లో ఇళ్లు, పాఠశాల ఉన్నాయనే అంశాన్ని అభ్యంతరంగా ప్రస్తావించినట్లు వారు పేర్కొన్నారు. మరోవైపు, స్థానికులు, పాఠశాల యాజమాన్యం నుంచి నిరభ్యంతర పత్రాలు తీసుకున్నామని గౌడ సంఘం నాయకులు అధికారులకు వివరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతున్నారు.ఒకరి అభ్యంతరమా.. వందేళ్ల చరిత్రా?ప్రజా అవసరాలకు సంబంధించిన అంశాల్లో అభ్యంతరాలు ఉంటే వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి తప్ప, సమస్యను నిరవధికంగా కొనసాగించడం వల్ల ప్రయోజనం ఏమిటని గౌడ సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన వైకుంఠధామాన్ని అభివృద్ధి చేసుకోవాలనే స్థానికుల ఆకాంక్షకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు. వ్యక్తిగత అభ్యంతరాలైనా, ప్రజల ఆందోళనలైనా నిబంధనల ప్రకారం పరిశీలించి, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.విచారణకు హాజరై మరింత సమయం కోరిన రామలింగారెడ్డిఈ వ్యవహారంపై జోనల్ కమిషనర్ ఏప్రిల్ 1న తొలి నోటీసు, మే నెలలో రెండో నోటీసు జారీ చేసినప్పటికీ స్పందన రాలేదని గౌడ సంఘం నాయకులు తెలిపారు. అక్టోబర్ 1న నిర్వహించిన తొలి విచారణకు కూడా ఆయన హాజరుకాలేదని పేర్కొన్నారు. సోమవారం జరిగిన రెండో విచారణకు హాజరైన రామలింగారెడ్డి, మరికొంత సమయం కోరినట్లు వెల్లడించారు.ఇరువర్గాల వాదనలు విన్న జోనల్ కమిషనర్ అక్టోబర్ 28న మరోసారి విచారణ నిర్వహించాలని నిర్ణయించినట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. రామలింగారెడ్డి కాలనీ సభ్యులతో కలిసి హాజరుకావాలని సూచించినట్లు పేర్కొన్నారు.అక్టోబర్ 28 విచారణపైనే ఆశలుతదుపరి విచారణలోనైనా ఈ వివాదానికి పరిష్కారం లభించి అభివృద్ధి పనులు ముందుకు సాగుతాయా అన్నది ఆసక్తికరంగా మారింది. అభ్యంతరాలపై సమగ్ర పరిశీలన జరిపి, ప్రజాప్రయోజనాలకు ప్రాధాన్యమిస్తూ నిబంధనలకు అనుగుణంగా అధికారులు నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన వైకుంఠధామం అభివృద్ధి ఇకనైనా కార్యరూపం దాల్చాలని ఆశిస్తున్నారు.ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, టి. నరేందర్ గౌడ్, టి. పవన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, విశ్వనాథ్ గౌడ్, జహంగీర్ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, వినోద్ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్, అభిషేక్ గౌడ్, శ్రీధర్ గౌడ్, సీకే శ్రీధర్ గౌడ్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Bandari Srujana, on behalf of Sri Venkateswara Printing Solutions, Editor - Bandari Sumanth, is responsible for news selection under PRB act
prgi.gov.in RNI.TGTEL/26/A7716, # 19-212/3-3A, Narsampet, Warangal, Telangana, India - 506132, Cell : 7569337969 Email:udyamaporu@gmail.com